RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 70 | పేజీలు : 4 | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



గల్వాన్ తర్వాత మారుతున్న సీన్..

- మోదీతో జిన్‌పింగ్ భేటీకి ముందు చైనా కీలక ప్రకటన
- విభేదాలను పరిష్కరించుకుంటామని స్పష్టీకరణ
- 2019 తర్వాత భారత్‌కు జిన్‌పింగ్ తొలిసారి రాక
- 2024లో గస్తీ ఒప్పందంతో కీలక పరిణామం
- వరుసగా మూడో ఏడాది మోదీ-జిన్‌పింగ్ భేటీ

పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు



- అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం
- మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం
- తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌కు ప్రాతినిధ్యం
- ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం
- బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు



తల్లిదండ్రుల వద్దకు పంపించాలని.. కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్న పాకిస్థాన్ హిందూ బాలికలు

- పాకిస్థాన్‌లో ఇద్దరు హిందూ మైనర్ బాలికల కిడ్నాప్
- బలవంతంగా ఇస్లాంలోకి మార్చి ఇద్దరు యువకులతో వివాహం
- తమను తల్లిదండ్రుల వద్దకు పంపాలని కోర్టులో బాలికల వేదన

నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు

- మాస్టర్ వీవర్ ఇచ్చే ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు ఇస్తే సరిపోతుందన్న సవిత
- బ్యాంక్ స్టేట్‌మెంట్ సేకరణలో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రి
- అర్హులైన నేతన్నలందరికీ పింఛన్లు ఇస్తామని హామీ
- 'నేతన్న భరోసా' పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో అత్యంత కీలకమైన నిబంధన నుంచి మినహాయింపు



అధికారులు వేగంగా పనిచేయాలి



- వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ..
- దస్త్రాలు చూడటంపై లేదా?
- హెచ్ఓడీల వద్ద దస్త్రాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయని నిలదీసిన సీఎం.
- ఫైళ్లు పెండింగ్‌లో పెట్టే అధికారుల నుంచి వివరణ తీసుకోవాలి

అమరావతి

వాట్సప్ మెసేజ్‌లపై చూపిస్తున్న శ్రద్ధ శాఖాపరమైన దస్త్రాల క్లియరెన్స్‌పై ఎందుకు ఉండటం లేదంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్లు లేకుండా కొన్ని గంటలు కూడా ఉండలేకపోతున్నారా అని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సుకు గైర్హాజరు కావడానికి ఎంత ధైర్యం అని మండిపడ్డారు. మంత్రులు, సెక్రటరీలు, హెచ్ఓడీలు, జిల్లా కలెక్టర్ల స్థాయిలో ఫైళ్లు క్లియర్ కావడానికి పడుతున్న సమయాన్ని సీఎం స్వయంగా వెల్లడిస్తూ.. నిర్ణయాల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించబోనని స్పష్టం చేశారు. హెచ్ఓడీల వద్ద దస్త్రాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయని నిలదీసిన సీఎం.. ఫైళ్లు పెండింగ్‌లో పెట్టే అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అధికారుల పనితీరుపై 360 డిగ్రీల ఒపీనియన్లు తీసుకుంటానని హెచ్చరించారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్ వద్ద దస్త్రాల క్లియరెన్స్‌కు ఎక్కువ సమయం పడుతోందని సీఎం ప్రస్తావించారు. తాను కూడా కొన్ని ఫైల్స్ క్లియర్ చేయడానికి నాలుగు రోజులు తీసుకుంటున్నానని చెప్పిన చంద్రబాబు.. హోంమంత్రి సహా ప్రతి - మిగతా3లో

సచివాలయంలో లంచావతారం





- సచివాలయంలో ఏసీబీ సోదాలు..
- లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి
- తెలంగాణ సచివాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లంచం కేసులో ఏసీబీ అధికారులు దాడులు
- లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా సెక్షన్ ఆఫీసర్ వినోద్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాఘవేంద్ర రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.
- ఈ ఘటన సచివాలయం ఉద్యోగుల్లో కలకలం రేపింది
- లంచావతారాలపై విచారణ కొనసాగుతోంది.


హైదరాబాద్

తెలంగాణ సచివాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు చేపట్టిన చర్యలు కలకలం రేపుతున్నాయి. సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన వ్యవహారంలో లంచం తీసుకుంటుండగా ఓ సెక్షన్ ఆఫీసర్‌తో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సచివాలయ ఆవరణలోని టెంపుల్ వద్ద లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలుస్తోంది. సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి రూ.2 లక్షల ప్రయోజనం కల్పించే విషయంలో రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీకి ఫిర్యాదు అందినట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు.. పక్కా ప్రణాళికతో ట్రాప్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రూ.లక్ష లంచం తీసుకుంటున్న సమయంలో సచివాలయంలో పనిచేస్తున్న సెక్షన్ ఆఫీసర్ వినోద్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాఘవేంద్ర పాత్ర కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో వినోద్‌తో పాటు రాఘవేంద్రను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ట్రాప్ అనంతరం ఇద్దరినీ హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న ఏసీబీ కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది. అక్కడ వారిని అధికారులు విచారిస్తున్నట్లు సమాచారం. లంచం డిమాండ్‌కు సంబంధించిన వివరాలు, ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం - మిగతా3లో

సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి

- 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ
- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్న రాంచందర్ రావు
- సెప్టెంబర్ 7న దీపాలు వెలిగించి మోదీకి శుభాకాంక్షలు తెలపాలని పిలుపు


మూసీ ప్రాజెక్టుకు ఎన్జీటీలో ఎదురుదెబ్బ



- తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు
- మూసీ ప్రాజెక్టుపై ఎన్జీటీలో కొత్త పిటిషన్
- తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ
- పర్యావరణ అనుమతులపై రిటైర్డ్ ఇంజినీర్ల అభ్యంతరాలు
- 55 కి.మీ.లో 20 కి.మీ. అధ్యయనంపై ప్రశ్నలు
- ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మాణాలపై అభ్యంతరం

హైదరాబాద్/అమరావతి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ చేపట్టిన ట్రిబ్యునల్ తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళన పనులకు సంబంధించి పర్యావరణ నిబంధనలు, అనుమతుల్లో లోపాలు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్లు ఉంటే.. కేవలం 20 కిలోమీటర్ల మేర మాత్రమే అధ్యయనం చేశారని పేర్కొన్నారు. ఇదే ప్రాంతంలో మృగవాణి జాతీయ పార్కు కూడా ఉందని తెలిపారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ పరిసరాల్లో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపైనా - మిగతా3లో



22ఏ అనేది పోరపాటు కాదు..

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం

- రేవంత్ రెడ్డి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారన్న హరీశ్
- మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- సామాన్యుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలన్న హరీశ్

శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

చేనేత పెన్షన్‌లో... బ్యాంక్ స్టేట్‌మెంట్

మినహాయింపు ఇవ్వండి

.....చేనేత కార్మికుల కోసం... మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప వినతి.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ఐటీ ఉ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరిన నిమ్మల కిష్టప్ప.



పథకాల కై స్మాల్ ఫ్యామిలీగా

మారద్దు..!!

.....పెన్షన్లు-సంక్షేమం కోసం చిన్న కుటుంబాలుగా విడిపోవద్దు

....పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా సంక్షేమం...

ఇదే కూటమి ప్రభుత్వ విధానం

....కొత్త పెన్షన్లకు ముందే ఫ్యామిలీ యూనిట్ మ్యాపింగ్ పూర్తవ్వాలి

....అసంపూర్తిగా ఉన్న....కాపు భవనాలను పూర్తి చేయండి.

...యానాటి కొండ సామాజికవర్గానికి ఎస్టీలకు కలిగే ప్రయోజనాలు

.....సూపర్ సిక్స్ పథకాల అమలుపై కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి







పుట్టపర్తి డెస్క్ (అమరావతి), సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం.

సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం చిన్న కుటుంబాలుగా విడగొట్టకుండా... భవిష్యత్తులో అన్ని పథకాలను ఫ్యామిలీ యూనిట్‌గానే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కొత్త పెన్షన్ల జారీకి ముందే కుటుంబాల మ్యాపింగ్ చేపట్టాలని, ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులను యథాతథంగా కొనసాగిస్తూనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రేషన్, పెన్షన్ల కోసం కుటుంబాలు చిన్న కుటుంబాలుగా మారిపోవడం సరికాదన్నారు. పెద్ద కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం, ఆ కుటుంబానికి ఎక్కువ ప్రయోజనాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇదే ప్రభుత్వ విధానమని.. దానికి అనుగుణంగానే పాలసీలు, కార్యాచరణ ఉండాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 8వ కలెక్టర్ల సమావేశం రెండో రోజున శుక్రవారం సూపర్ -6 పథకాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

సంక్షేమం నుంచి కుటుంబ సాధికారత విధానంతో ముందుకు కుటుంబంలో ఎంత మంది ఉంటే... అంత మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందించేలా చూడాలని సీఎం సూచించారు. సంక్షేమ పథకాల అమలులో కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని సమగ్ర ప్రయోజనాలు అందించే విధానాన్ని రూపొందించాలన్నారు. వివిధ పథకాల్లో ఉన్న లోటుపాట్లను సరిచేసి అత్యుత్తమ విధానాలను రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో

- మిగతా3లో



50 ఏళ్ళు నిండిన... నేతన్నలకు ఊరట..!!

.....నూతన నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తులో కీలక నిబంధన మినహాయింపు

.....బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదు.

మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు అందిస్తే సరిపోతుంది.

.....50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం.

.....అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు


.....నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం.

.....రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

పుట్టపర్తి డెస్క్ (అమరావతి) సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం.

నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, చేనేత సహా అన్ని రకాల పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేతన్న భరోసా పెన్షన్ కు దరఖాస్తు చేస్తుకుంటున్న నేతన్నలకు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన తీవ్ర ప్రతిబంధకంగా మారింది. మాస్టర్ వీవర్ దగ్గర పనిచేసే చేనేతలకు వ్యక్తిగతంగానే వేతనాలు చెల్లిస్తూ వస్తుంటారు. అటువంటి సమయంలో బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన పెట్టడంతో చేనేతలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇదే విషయమై పలువురు నేతన్నలు, చేనేత సంఘాల ప్రతినిధులు మంత్రి సవిత దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. తక్షణమే ఆమె స్పందించి, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి చేనేతల సమస్యను తీసుకెళ్లారు. బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్

- మిగతా3లో



ఎల్-నినో ప్రభావం ఉంది.. నీటిని జాగ్రత్తగా వాడుకోండి

....రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన.

....37మందికి రూ.20.39లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సునీత

....క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం.

.....ప్రజా సమస్యలపై జవాబుదారీగా పని చేస్తున్నామన్న ఎమ్మెల్యే సునీత



అనంతపురం సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం.

ఎల్-నినో ప్రభావం తీవ్రంగా ఉందని.. రైతులంతా నీటిని పొదుపుగా వాడుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 37మందికి రూ.20.39లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినా వారిని ఆదుకునే విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నట్టు చెప్పారు. ఎవరికి ఎలాంటి కష్టం ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1472మందికి 11 కోట్ల 21 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేశామని.. ఎల్ఓసీ కింద 45 లక్షలు ఇచ్చామన్నారు. ప్రమాద బీమా కింద 16 మందికి 77 లక్షలు మంజూరైందన్నారు. ఇలా మొత్తం 12 కోట్ల 43 లక్షలు ఇచ్చినట్టు చెప్పారు. నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు

- మిగతా3లో

సీమ వార్త సాయంకాలం

శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

పథకాల కై స్మాల్ ఫ్యామిలీగా మారద్దు..!!



-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ కార్యక్రమాల కోసం ఇప్పటివరకు రూ.1.50 లక్షల కోట్ల మేర ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. ఇందులో ఒక్క పెన్షన్లకే రూ.75 వేల కోట్లు వ్యయం చేసినట్లు వెల్లడించారు. ఆర్థిక అసమానతలను తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా సంక్షేమ విధానాలు ఉండాలని అన్నారు. సంక్షేమం నుంచి కుటుంబాలను సాధికారత దిశగా తీసుకెళ్లే 'వెల్ఫేర్ టు ఎంపవరింగ్ ఫ్యామిలీస్' విధానంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. సెర్ప్, మెప్మా ద్వారా 'వన్ ఫ్యామిలీ.. వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని చంద్రబాబు సూచించారు. ఐదు లక్షల మంది మహిళలను ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టామని తెలిపారు. వివిధ సామాజిక వర్గాలను సాధికారత దిశగా తీసుకెళ్లాలి... అందర్నీ అభివృద్ధి చేయాలన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు మెరుగైన విద్య అందించాలని స్పష్టం చేశారు. పీ4 కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు.

విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి చొరవ

ప్రతి నెలా మొదటి తేదీని 'పేదల సేవలో' కార్యక్రమం ద్వారా సంక్షేమానికి కేటాయించామని సీఎం తెలిపారు. అదే విధంగా ప్రతి నెలా 9న 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం ద్వారా భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాలని సూచించారు. మూడో శనివారం 'స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర' కార్యక్రమంతో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నాలుగో శనివారం పౌరుల ఆరోగ్య నిర్వహణ కోసం డిజిటల్ హెల్త్ రికార్డుల 'సంజీవని' కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు. వీటితో పాటు మంచి ఆలోచనలు, విలువలతో కూడిన సమాజ నిర్మాణం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మహిళలు, శిశువుల్లో రక్తహీనత వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని, ఇదే 2047 విజన్‌లో కీలక లక్ష్యమని చెప్పారు. వక్ఫ్ ఆస్తుల ద్వారా ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న కాపు కార్పొరేషన్ భవనాలను పూర్తి చేయాలని సూచించారు.

బుడగజంగాల తరహాలో...

శ్రీకాకుళం జిల్లాలో యానాటి కొండ సామాజిక వర్గాన్ని ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్‌ను కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. చాలా కాలంగా యానాటి కొండ సామాజిక వర్గం వాళ్లు తమను ఎస్టీల్లో చేర్చాలని కోరుతున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం...ఎస్టీల్లో చేర్చే అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని.. ఈలోగా ఎస్టీలకు వర్తింపచేసే ప్రయోజనాలను యానాటి కొండ సామాజిక వర్గానికి అందించాలని ఆదేశించారు. బుడగ జంగాల తరహాలో యానాటి కొండ సామాజిక వర్గానికి లబ్ధి చేకూర్చాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.

చేనేత పెన్షన్‌లో... బ్యాంక్ స్టేట్‌మెంట్ మినహాయింపు ఇవ్వండి.

గోరంట్ల సెప్టెంబర్ 11 సీమ వార్త. చేనేత కార్మికులకు అందించే చేనేత పెన్షన్ విషయంలో దరఖాస్తు ప్రక్రియలో బ్యాంక్ స్టేట్‌మెంట్ సమర్పించాలనే నిబంధనను మినహాయించాలని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప కోరారు.మంగళగిరి లో జరుగుతున్న టీడీపీ రాష్ట్ర స్థాయి సమావేశం లో నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చేనేత కార్మికులు ఎక్కువగా చిన్న ఆదాయంతో జీవనం సాగించే పేద కుటుంబాలకు చెందినవారని అయన అన్నారు. బ్యాంక్ స్టేట్‌మెంట్. జిఎస్టి వంటి అదనపు పత్రాల నిబంధన కారణంగా అర్హులైన చేనేత కార్మికులు పెన్షన్ పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.కాబట్టి, చేనేత పెన్షన్‌కు సంబంధించిన జీవో/దరఖాస్తు నిబంధనల్లో బ్యాంక్ స్టేట్‌మెంట్, జిఎస్టి మినహాయింపు కల్పించి, అర్హతను చేనేత వృత్తి ఆధారంగా సులభతరం చేయాలని ఫోన్ ద్వారా సంప్రదించి కోరారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప అన్నారు.చేనేత కార్మికుల సంక్షేమమే మన లక్ష్యం అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి. న్యాయం చేద్దం అని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,మరియు ఐటి ఉ విద్య శాఖ మంత్రి చేనేత కార్మికుల సమస్యలు పరిశీలించి న్యాయం చేద్దాం అని హామీ ఇచ్చినట్లు నిమ్మల కిష్టప్ప తెలిపారు.

ఎల్-నినో ప్రభావం ఉంది.. నీటిని జాగ్రత్తగా వాడుకోండి





-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. మనం చేస్తున్న ఈ సాయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఎమ్మెల్యే సునీత సూచించారు...

ప్రజా సమస్యలపై జవాబుదారీగా ఉన్నాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజా సమస్యలపై జవాబుదారిగా పని చేస్తున్నామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే సునీతకు వివరించారు. వారితో ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. కొన్నింటిపై అధికారులతో ఫోన్ మాట్లాడి.. ఎందుకు సమస్యలు పెండింగ్ లో ఉంచారని ఆరా తీశారు. మరికొన్నింటికి వెంటనే పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ లో ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలకు సంబంధించిన సమస్యలపై అర్జీలు ఇవ్వడం జరిగింది. అలాగే ఖాళీగా ఉన్న స్థానాలలో వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలను నియమించాలని, చెరువులకు నీళ్లు ఇవ్వాలని అడగడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటోందన్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసు కుంటున్నామన్నారు. భూసమస్యల విషయంలో ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే అన్నదమ్ములు, రస్తాలు, పక్కపక్క పొలాల మధ్య ఉన్న వాటిలో పరస్పరం రాజీ దోరణితో వెళ్తేనే పరిష్కారం ఉంటుందన్నారు. పింఛన్లు కూడా త్వరలోనే అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో కూడా త్వరలోనే ఒక నిర్ణయం ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. మరోవైపు ఎల్-నినో ప్రభావం చాలా తీవ్రంగా ఉందని.. ప్రస్తుతం కొన్ని చోట్ల చెరువుల్లోనూ, బోర్లలో నీరు ఉందని వరి వంటి పంటలు పెడితే భవిష్యత్ లో నీరు అడుగంటిపోతే ఇబ్బందులు పడుతారన్నారు. ఇప్పుడు ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గానికి నీరు విడుదల చేయాలని అధికారులను ఐఏబీ సమావేశంలో కోరినట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

విద్యకు క్రీడలు తోడుగా ఉండాలి..!!







.....నీలకంఠాపురంలో ఘనంగా క్రీడా పోటీలు ప్రారంభం

....శ్రీరామరెడ్డి 121వ జయంతి సందర్భంగా.... 77 పాఠశాలల విద్యార్థులకు పోటీలు.

.... మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

.... హాజరైన.... విశాఖ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ భాగవత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి శ్రీధర్.

మడకశిర సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంకాలం. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఎన్. శ్రీరామరెడ్డి 121వ జయంతి సందర్భంగా మడకశిర నియోజకవర్గ పరిధిలోని 77 ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్‌తో పాటు వివిధ క్రీడా పోటీలను శుక్రవారం నీలకంఠాపురంలో ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, విశాఖపట్నం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.జి.బి. భాగవత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖ రిటైర్డ్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి. చిన్మయి దేవి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, సేవా మందిర్ విద్యాసంస్థల చైర్మన్ కె.టి. శ్రీధర్ తదితరులు పాల్గొని ఎన్. శ్రీరామరెడ్డి సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు.నియోజక వర్గంలోని 77 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అక్టోబర్ 6న నిర్వహించనున్న శ్రీ ఎన్. శ్రీరామరెడ్డి 121వ జయంతి మహోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా మండలస్థాయి సమన్వయ సమావేశం.



తనకల్లు, సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం. తనకల్లు మండల పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ యందు ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు తనకల్లు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వినాయక విగ్రహ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10:00 గంటలకు తనకల్లు పోలీస్ స్టేషన్‌లో ఈ సమావేశం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి కదిరి రూరల్ సీఐ నాగేంద్ర మరియు తనకల్లు ఎస్సై పి. దిలీప్ కుమార్ హాజరై, వినాయక విగ్రహాల ఏర్పాటు, నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలు, భద్రతా చర్యలు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సూచనలు మరియు అవగాహన కల్పించనున్నారు.ల తనకల్లు మండలంలోని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు/ఆర్గనైజర్లు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉదయం 10:00 గంటలకు పోలీస్ స్టేషన్‌లో జరిగే సమావేశానికి హాజరు కావాలి. వినాయక చవితి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని తనకల్లుఎస్సై దిలీప్ కుమార్ మండల ప్రజలను కోరుతున్నారు.

ప్లేస్‌మెంట్స్ లో దూసుకెళ్తున్న సీవీఆర్ టీ

ప్రతిష్టాత్మక సంస్థలో 16 మందికి ఉద్యోగాలు



తాడిపత్రి, సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం : తాడిపత్రి లోని సర్ సి.వి. రామన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (సీవీఆర్ టీ) ప్లేస్‌మెంట్స్ లో మరోసారి సత్తా చాటింది. ప్రతిష్టాత్మక 10,000 కోడర్స్ సంస్థ నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో సీవీఆర్ టి చెందిన 16 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కోడింగ్, కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ఇందుధర రెడ్డి సూచించారు. సీవీఆర్ టీ లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న అడ్వాన్స్‌డ్ కోడింగ్ శిక్షణ, మాక్ ఇంటర్వ్యూలు, ప్లేస్‌మెంట్ ఓరియంటేషన్ క్లాసులు ఈ విజయానికి కారణమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని దిగ్గజ కంపెనీలను కళాశాలకు రప్పించి 100% ప్లేస్‌మెంట్స్ సాధించడమే లక్ష్యమని సీవీఆర్ టీ చైర్మన్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపికైన 16 మంది విద్యార్థులను కళాశాల చైర్మన్ బి.వి. భాస్కర రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీమతి భారతి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్లేస్‌మెంట్ ఆఫీసర్, హెచ్ఓడీలు, అధ్యాపకులను అభినందించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

50 ఏళ్ళు నిండిన...నేతన్నలకు ఊరట..!!.

-మొదటిపేజీ తరువాయి


నిబంధనను సడలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో, అర్హులైన చేనేతలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత తెలిపారు. నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఆయా జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్లు లేకున్నా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది నేతన్నలకు ఉపశమనం కలగనుందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మందికిపైగా నేతన్నలకు నేతన్న భరోసా పెన్షన్ పథకం కింద రూ.4 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి సవిత గుర్తు చేశారు.

ఆశ వర్కర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

లేపాక్షి సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంకాలం : లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని చోళ సముద్రం సచివాల యం బిసలమా నెపల్లి గ్రామ ఆశ కార్యకర్త మృతి చెందారు. ఖాళీ ని భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వెంకట చిరంజీవి తెలిపారు. 15నుంచి 19 స్వీకరణ, మెరిట్ జాబితా 23న ప్రకటన, 24న అభ్యంతరాలు స్వీకరణ, 25 న తుది మెరిట్ ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు. అర్హతలకు సంబంధించి దరఖాస్తులు పొందుపరచడం జరిగిందని, దరఖాస్తుదారులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించవచ్చని మరిన్ని వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

ప్రోటీన్ ఆహార పదార్థాలపై అవగాహన.

గోరంట్ల సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం.



9 వ పోషణ మహోత్సవం ఆధ్వర్యం లో పట్టణం లోని మార్కెట్ వీధి ఏ డబ్ల్యు సి లో జరిగింది సిడిపిఓ శాంత లక్ష్మి ఆహారంలో వైవిధ్యత ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు గురించి తెలియజేశారు. పప్పుధాన్యా లలో ఎక్కువ గా ప్రోటీన్ ఉంటుంది మరియు మాంసం,చేపలు,పాల పదార్థాలు వాడాలి అని తెలియజేశారు .సూపెర్వైసర్ శంకరమ్మ లబ్ధిదారులు హాజరయ్యారు.

సీమ వార్త సాయంకాలం
శుక్రవారం 11
సెప్టెంబర్ 2026

రామచంద్రా నీకు "వందనం".

.....తల్లికి వందనం డబ్బులు తిరిగి అందజేసిన మంచి మనసున్న ఉప్పర రామచంద్ర

----విద్యార్థి ఖాతాలో జమ కావాల్సిన నగదు పొరపాటున వేరే ఖాతాలో జమ..

-----ప్రధానోపాధ్యాయుల చొరవతో విద్యార్థి తల్లిదండ్రులకు అందజేత



గోరంట్ల సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాబా ఫక్రోద్దీన్‌కు సంబంధించిన తల్లికి వందనం పథకం నగదు విద్యార్థి తల్లిదండ్రుల ఖాతాలో జమ కావాల్సి ఉండగా, పొరపాటున హిందూపురం పట్టణానికి చెందిన ఉప్పర రామచంద్ర ఖాతాలో జమ అయింది. ఈ విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ దృష్టికి రావడంతో ఆయన చొరవ తీసుకుని ఉప్పర రామచంద్రను సంప్రదించారు. విషయం తెలుసుకున్న ఉప్పర రామచంద్ర ఎలాంటి సంకోచం లేకుండా, తన ఖాతాలో పొరపాటున జమ అయిన తల్లికి వందనం పథకం నగదును పాఠశాల ఉపాధ్యాయుల చేతికి తిరిగి అందజేశారు. తనకు చెందని డబ్బును తిరిగి అందజేసి నిజాయితీ, మానవత్వాన్ని చాటుకున్న ఉప్పర రామచంద్రను ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. నేటి సమాజంలో ఇతరులకు చెందాల్సిన నగదును తిరిగి అందజేసిన ఆయన మంచి మనసు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం తల్లికి వందనం పథకం ద్వారా అందాల్సిన నగదును విద్యార్థి బాబా ఫక్రోద్దీన్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ముఖ్యంగా మంచి మనసుతో నగదును తిరిగి అందజేసిన ఉప్పర రామచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు





మడకశిర సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంకాలం రాయలసీమ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వారి ఇంటిదగ్గర వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య ఘనంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమన్వయకర్త ఈరలక్కప్పగా, హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, వారితో పాటు రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, మండల అధ్యక్షులు కల్లుమరి శ్రీరాములు పట్టణ అధ్యక్షులు ఓంకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధానకార్యదర్శి వసీంబేగ్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు చిరంజీవి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శేషాద్రి, నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున, పట్టణ ప్రచార విభాగం కార్యదర్శి రఘునందన్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బాబు, పట్టణ వికలాంగుల విభాగ అధ్యక్షులు జబీవుల్లా, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, పట్టణ కార్యదర్శి మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, పంచాయతీ రైతు విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, చాంద్ బాషా, నరసింహమూర్తి, లు నంజి రెడ్డి, రాజారెడ్డి, కృష్ణ గౌడ్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు రుద్రప్ప, శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలప్ప, వడ్రపాల్యశీ మంజునాథ్, రాఘవేంద్ర, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధికంగా హాజరై కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పేషెంట్లకు పంపిణీ చేయడం జరిగింది,

మండల విద్యాధికారికి ఘనంగా సన్మానం



మడకశిర సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంకాలం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మడకశిర మండల విద్యాశాఖ అధికారి -2 కె. నరసింహమూర్తి ని శుక్రవారం ఘనంగా సన్మానించిన యుటిఎఫ్ నాయకులు. మండలం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ.ఎన్. మాలింగప్ప, వై. జోగప్ప ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కే. భూతన్న మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి-2 నరసింహమూర్తి కృషి, పట్టుదల, దీక్షతో మడకశిర మండలంలో విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నారని , త్రికరణ శుద్ధి తో ఉపాధ్యాయుల్లో స్ఫూర్తి ,ప్రేరణను కల్పిస్తూ ఉత్తేజాన్ని నింపి మండల విద్యాభివృద్ధికి పరుగులు పెట్టేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు టీ. మూడ్లగిరియప్ప, ఈ. నరసింహమూర్తి, బంగారు నంజప్ప, బి. ఎస్. రామకృష్ణ, పరమేశ్వర్ రవీంద్ర కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ రంగనాథ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోవింద్ నాయక్, సి ఆర్ పి లు తిమ్మరాజు శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు

------ విజేతలకు బహుమతులు ఎంఈఓలు



లేపాక్షి సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంకాలం : లేపాక్షి మండల కేంద్రంలోని ఎన్ ఎస్ ఆర్ జెడ్ పి ఓ హెచ్ ఎస్ పాఠశాలలో శుక్రవారం మండల వ్యాప్తంగా చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించడం జరిగింది. పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి, మొదటి విజేతగా నిలిచిన వి.జడ్.పి.హెచ్.ఎస్ లేపాక్షి పాఠశాల విద్యార్థులు ఎన్ఎస్ దీక్షిత, కే. వందన, కే. లిఖిత , రెండవ బహుమతినీ చోళ సముద్రం పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఎంఈఓ లు నాగ రాజు, కుల్లాయప్ప, ఎన్ఎస్ఆర్వో ప్రధానోపాధ్యాయులు గిరి విజేతలకు బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు సమావేశం ఎప్పుడు?

తాడిపత్రిలో ఇంకా మొదలు కాని అధికారుల కసరత్తు

భద్రతా ప్రణాళికలో జాప్యం ఎందుకు?

సమన్వయ లోపంపై భక్తుల ఆందోళన



తాడిపత్రి, సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం : తాడిపత్రి పట్టణంలో దశాబ్దాలుగా వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం తెలిసిందే. గతంలో పట్టణంలో సుమారు 250 విగ్రహాలు ఏర్పాటు చేసేవారు. గత ఏడాది నుంచి ఈ సంఖ్య మరింత పెరిగింది. వందలాది మండపాలు, లక్షలాది మంది భక్తుల రాకపోకలు, భారీ ఊరేగింపుల నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకం. గత ఘటనలే హెచ్చరిక: రెండేళ్ల క్రితం తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామంలో వినాయక మండపంలో విద్యుత్ షాక్ తో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన మరువలేనిది. అలాగే గత ఏడాది ఉత్సవాల ఊరేగింపు సమయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగి ఉద్రిక్తత నెలకొంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ముందస్తు జాగ్రత్తలు అవసరం. గతంలో చవితికి 10-15 రోజుల ముందే పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు మండప నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించి ట్రాఫిక్, విద్యుత్ భద్రత, ఊరేగింపు మార్గాలు, నిమజ్జనం ప్రదేశాలపై గైడ్ లైన్స్ ఇచ్చేవారు. కానీ ఈ ఏడాది ఉత్సవాలకు 3 రోజులు మాత్రమే గడువు ఉండగా, సమయం దగ్గరపడుతున్నా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమావేశం జరగకపోవడంతో భక్తులు, మండప నిర్వాహకుల్లో ఆందోళన మొదలైంది. భక్తుల భద్రత దృష్ట్యా అధికారులు తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి పూర్తి ప్రణాళిక ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు కూలీ సంఘం మహాసభకు రాయలసీమ రుచుల విందు

500 మంది ఉద్యమకారులకు తాడిపత్రి నుండి భోజనం పంపిన టీఎన్ఆర్





తాడిపత్రి , సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం: అనంతపురం టౌన్ లోని సాయి నగర్ లో ఉన్న అంబేద్కర్ భవన్ లో ఈ రోజు జరిగిన రైతు కూలీ సంఘం మహాసభలకు తాడిపత్రి నుండి రాయలసీమ రుచులతో భోజనం పంపించారు. రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టి.ఎన్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రిలోని ప్రముఖ వెంకట రమణ రెడ్డి హోటల్ లో 500 మంది ఉద్యమకారులకు భోజనం తయారు చేయించి, ఉదయం 11 గంటలకే అనంతపురానికి పంపించారు. స్వంత పనుల వలన తాను మహాసభకు హాజరు కాలేకపోతున్నానని, అందుకే తన వంతుగా ఉద్యమకారులకు భోజనం ఏర్పాటు చేశానని నాగార్జున రెడ్డి తెలిపారు. రైతు, కూలీల సమస్యలపై పోరాడుతున్న ఉద్యమకారులకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.

ఇండస్ట్రియల్ విజిట్ లో...బూదిలి విద్యార్థులు.

.... ఒకేషనల్ ట్రైనర్ ప్రమీల ఆధ్వర్యంలో కార్యక్రమాలు.





గోరంట్ల సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం. ఈ ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా రిటైల్ వ్యాపారాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా మండలంలోని బూదిలి హై స్కూల్ కు చెందిన తొమ్మిదవ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనర్ ప్రమీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని రిటర్న్ వ్యాపార దుకాణాలు, టెక్స టైల్స్ దుకాణంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా వస్తువుల ఎంఆర్పి, జీఎస్టీ తోపాటు రిటైల్ వ్యాపారం లో భాగంగా కస్టమర్లతో ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఒకేషనల్ ట్రైనర్ ప్రమీల, యమునా, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెకు ముఖి లో.. డిస్టిక్ లెవెల్ కు ఆ ముగ్గురు.

...చెకుముకి పరీక్షలలో.....జిల్లా స్థాయికి ఎంపికైన గోరంట్ల విద్యార్థినులు.



గోరంట్ల సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం. జిల్లా విద్యా శాఖ అధికారి, శ్రీ సత్య సాయి జిల్లా ఆదేశాల మేరకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పరీక్షలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గోరంట్ల లో జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల నుంచి 8,9 ఉ 10 తరగతుల నుండి ఒక్క విద్యార్థి చొప్పున ముగ్గురు కలసి గ్రూప్ గా పాల్గొనడం జరిగింది. విద్యార్థుల లో శాస్త్రీయ వైఖరిని పెంపొందించి, మూఢ నమ్మకాల పై అపోహలు తొలగించే విధంగా జన విజ్ఞాన వేదిక పని చేస్తోందని ప్రధానోపాధ్యాయులు కవిత పేర్కొన్నారు. మండల స్థాయి పరీక్షలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు శ్వేత, నిఖిల, మేఘన జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు. విజేతలకు జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు మరియు యూ.టి. ఎఫ్రధానకార్యదర్సులు చాంద్ బాషా, నాగేష్ జామెట్రీ బాక్సులు, పాల్గొన్న విద్యార్థులు అందరికీ పెన్నులు మరియు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు అససూయ, హేమావతి, పెద్దారెడ్డి, బాలాజీ నాయక్ లు పాల్గొన్నారు.

బెస్ట్ అవార్డు గ్రహీత రామచంద్రప్పకు... బెస్ట్ విషెస్.

అభినందించిన బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,



గోరంట్ల సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసి, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఉపాధ్యాయ అవార్డును అందుకున్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గోరంట్లకు చెందిన స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) రామచంద్రప్పను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రామచంద్రప్ప గత 30 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి విద్యా, వ్యక్తిత్వ వికాసానికి విశేష కృషి చేశారు. ఆయన అందించిన సుదీర్ఘ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి అవార్డుతో సత్కరించడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గోరంట్లలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో రామచంద్రప్పను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా విద్యారంగానికి అంకితభావంతో సేవలందించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం పాఠశాలకు, తోటి ఉపాధ్యాయులకు గర్వకారణమని అన్నారు. రామచంద్రప్ప సేవలు విద్యార్థులకు, తోటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థులు సైతం తమ గురువు సాధించిన ఈ ఘనత పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881